B.K. YADAV FOUNDATION
ONE PERSON CAN MAKE DIFFERENCE

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

సోమవారం,
సెప్టెంబరు 8, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## అలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వం మారాలేమో!



ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వను

పదవి ఇస్తానన్నా తలొగ్గను, ఈ ప్రాంత ప్రజలే నాకు ముఖ్యం

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



## నెల్లుట్ల రమాదేవికి కాళోజీ పురస్కారం

::: ఈ నెల 9న రవీంద్రభారతిలో పురస్కార ప్రదానం



## బిఆర్ఎస్‌లోనే ఉన్నాను.. ఏ పార్టీ కండువా కప్పుకోలేదు: బండ్ల



## ఆకాశంలో బ్లడ్‌మూన్

రాత్రి 8.58 గంటలకు ఆరంభమైన సంపూర్ణ చంద్రగ్రహణం

11.41 గంటలకు బ్లడ్‌మూన్‌గా మారిన చందమామ

తెల్లవారు జామున 2.25గంటలకు విడిచిన గ్రహణం

న్యూఢిల్లీ : ఖగోళ అత్యద్భుత ఘట్టంగా ఆదివారం సంపూర్ణ చంద్ర గ్రహణం ఆవిష్కృతం అయింది. భారతదేశంలో ఆదివారం రాత్రి 8.58 గంటలకు గ్రహణం ఆరంభమైంది. ఖగోళ పరిశోధనలకు అరుదైన అవకాశంగా గ్రహణం నిలిచింది. ఇదే దశలో తరతరాల సాంప్రదాయాలు, ప్రజల విశ్వాసాల క్రమంలో ఆదివారం సాయంత్రం నుంచే గ్రహణం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ జనం గడిపారు. పలు చోట్ల రాత్రి పది తరువాత జన సంచారం తగ్గింది. ఈ గ్రహణకాలం మొత్తం నిడివి 82 నిమిషాలుగా ఖరారు అయి ఉంది. రాత్రి పూట 11.41 ప్రాంతంలో చంద్రుడికి సూర్యుడికి మధ్య భూమి నీడ అడ్డుపడిన దశలో చంద్రుడు ఎరుపు రంగులో కన్పించిన ఘట్టం బ్లడ్‌మూన్‌గా వ్యవహరిస్తారు. తెల్లవారుజామున 2.25 వరకూ ఈ గ్రహణం ఉంటుందని ప్లానిటోరియం అధికారులు తెలిపారు. భారత్‌తో పాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, యూరప్‌దేశాల్లో ఈ చంద్ర పరిణామం కన్పించింది. చంద్రుడు 82 నిమిషాల పాటు

(మిగతా 2వ పేజీలో)

## 'గోదావరి'కి నేడు సీఎం శంకుస్థాపన

### రూ.7,360 కోట్ల అంచనాతో జరగనున్న గోదావరి రెండు, మూడో దశ పనులు

మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల తరలింపు

2027 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌కు రోజూ నల్లా నీళ్లు

రూ.298 కోట్ల 'కోకాపేట్' ప్రాజెక్టుకూ శంకుస్థాపన


రూ.1,200 కోట్ల ఓఆర్ఆర్ రెండో దశ ప్రాజెక్టు ప్రారంభోత్సవం





హైదరాబాద్: హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలను 2027 డిసెంబర్ నాటికి తీర్చడంతో పాటు నగరంలో రోజూ నల్లా నీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో ప్రతిపాదించిన గోదావరి తాగునీటి పథకం రెండు, మూడో దశ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సోమవారం గండిపేట వద్ద శంకుస్థాపన చేయనున్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన మరో రెండు ప్రాజెక్టులకు కూడా సీఎం శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారు. రూ.7,360 కోట్ల అంచనాలతో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హామ్) విధానంలో గోదావరి తాగునీటి పథకం రెండు, మూడో దశ పనులు చేపట్టనున్నారు. మూసీ నదీ పునరుజ్జీవన పథకంలో భాగంగా చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలకు తరలిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)



## రిజర్వేషన్లకు చట్టబద్ధత తర్వాతే ఎన్నికలకు

బీసీ రిజర్వేషన్లకు బండి సంజయ్, కిషన్‌రెడ్డిలే అడ్డు

బీజేపీ బండారం బయట పెట్టేందుకే 15న కామారెడ్డిలో సభ

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

కామారెడ్డి: స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించిన తర్వాతే ఎన్నికలకు వెళతామని టీపీ సీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆలస్యమైనా సరే రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధిస్తామన్నారు. బీసీలకు అన్యా యం చేస్తున్న బీజేపీ బండారాన్ని బయటపెట్టి, రిజర్వేషన్లకు అడ్డుతగిలేవారి భరతం పట్టేందుకు ఈనెల 15న కామారెడ్డి లో రెండు లక్షల మందితో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకోసం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి వేదికగా చేసిన డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న వాగ్దానం మేరకు తాము అధికారంలోకి రాగానే శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసి, బీసీల జనాభా లెక్కలు తేల్చామన్నారు. దీని ప్రకారం బీసీలు 56.33 శాతం మంది ఉన్నట్లు తేలిందని, అందుకు అనుగుణంగా స్థానిక సంస్థలతో పాటు

(మిగతా 2వ పేజీలో)

## సిఎం రేవంత్‌తో 9 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ



సమాలోచనలు ఆందోళన వద్దు

న్యాయ నిపుణుల సలహా తీసుకోవాలని సిఎం సూచన?

కడియం గైర్హాజరు

హైదరాబాద్ : బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పీకర్‌కు సూచించడం, మరోవైపు స్పీకర్ నుంచి నోటీసులు రావడంతో ఏమి చేద్దామన్న అంశంపై చర్చించేందుకు ఫిరాయింపు ఎమ్మెల్యేలుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో అత్యవసరంగా సమావేశమయ్యారు. బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వీరిలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మినహా మిగతావారంతా సీఎంతో భేటీ అయ్యారు. ఇలా ఉండగా తమ నియోజకవర్గానికి చెందిన అభివృద్ధి పనులపై చర్చించేందుకే ముఖ్యమంత్రిని కలిసిన ఏమ్మెల్యేలు చెప్పినప్పటికీ వారు మాత్రం తమకు స్పీకర్‌కు నుంచి అందిన నోటీసులపై చర్చించినట్లు సమాచారం. కాగా ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్యేలు స్పీకర్ ఇచ్చిన నోటీసులకు వివరణ కూడా ఇచ్చారు. మిగతా వారు సీఎం తో చర్చించాక నిర్ణయం తీసుకోవాలని భావిస్తోన్నట్టు తెలిసింది. కాగా తాము పార్టీ ఫిరాయించలేదని, ఒక ఎమ్మెల్యేగా సీఎంను మర్యాద పూర్వకంగా కలిసినప్పుడు శాలువా కప్పారే తప్ప కాంగ్రెస్ కండువా

(మిగతా 2వ పేజీలో)




## కాంగ్రెస్ పాలనలో దీనస్థితికి గురుకులాలు : హరీష్

హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ దీనస్థితికి చేరడం శోచనీయం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. విష జ్వరాలు, పాముకాట్లు, ఎలుక కాట్లు, కుక్కకాట్లు, ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి దాపురించిందని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వని దుస్థితి ఉందని అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం నాడు ఆడంబరంగా ప్రకటనలు చేయడం కాదు..ముందు వారికి సకాలంలో జీతాలు చెల్లించాలని సిఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తానే ఇక నుండి గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయి..కల్తీ ఆహారం పెడితే జైలుకే అని ఇచ్చిన ప్రకటనలు గాలి మాటలయ్యాయని విమర్శించారు. కెసిఆర్ హయాంలో

(మిగతా 2వ పేజీలో)

## వరంగల్‌లో భారీ వర్షం

### నీట మునిగిన వరంగల్, హన్మకొండ జిల్లా కేంద్రాలు



వరంగల్ : వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఆదివారం ఉదయం భారీ వర్షం కురిసింది. వరంగల్, హనుమకొండ జిల్లా కేంద్రాలు వరదలతో నీట మునిగి పోయాయి. రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి వరంగల్ మహానగరంతోపాటు రూరల్ జిల్లాల్లో వరదలు ఏరులై పారాయి వరంగల్ నగరంలోనీ హనుమకొండ వరంగల్ జిల్లా కేంద్రాల్లోని చౌరస్తాలు లోతట్టు ప్రాంతాలు అంబేద్కర్ భవన్ ప్రాంతంతో పాటు వరంగల్ లోని అండర్ బ్రిడ్జి ప్రాంతం భారీ వరదలతో నీట మునిగిపోయాయి అండర్ బ్రిడ్జికి భారీగా వరద నీరు చేరడంతో ఐదు ఫీట్ల వరకు నీరు చేరి చేరింది. అందులో నుండి ఆర్టీసీ బస్సులు ఆటోలు

(మిగతా 2వ పేజీలో)

# ‘గోదావరి’కి నేడు సీఎం శంకుస్థాపన

40 శాతం పెట్టుబడి పెట్టనుండగా, 60 శాతం వాటాను నిర్మాణ సంస్థ భరించనుంది. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు విధించింది. మల్లన్నసాగర్ నుంచి మొత్తం 20 టీఎంసీల నీళ్లను తరలించి ఆ నీళ్లతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలు నింపడంతో పాటు మూసీ పునరుజ్జీవనానికి 2.5 టీఎంసీలను విడుదల చేస్తారు. మిగిలిన 17.50 టీఎంసీల జలాలను హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగిస్తారు. మార్గమధ్యలో ఉన్న 7 చెరువులను కూడా నింపుతారు.

**ఓఆర్ఆర్ రెండో దశ ప్రాజెక్టు ప్రారంభం**

ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) రెండో దశలో భాగంగా రూ.1,200 కోట్లతో జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, గ్రామ పంచాయితీలకు తాగునీటి సరఫరా చేసేందుకు నిర్మించిన ప్రాజెక్టును ముఖ్యమంత్రి సోమవారం ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 71 రిజర్వాయర్లు నిర్మించగా, ఇటీవల కొత్తగా నిర్మించిన 15 రిజర్వాయర్లను సీఎం ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా సరూర్‌నగర్, మహేశ్వరం, శంషాబాద్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, ఘట్‌కేసర్, కీసర, రాజేంద్రనగర్, శామీర్‌పేట్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఆర్‌సీపురం, పటాన్‌చెరు, బొల్లారంతో సహా మొత్తం 14 మండలాల్లోని 25 లక్షల మందికి తాగునీరు అందుతుంది.

**నియో పోలిస్ సెజ్‌కు తాగునీటి సరఫరా..**

కోకాపేట్ లేఅవుట్ సమగ్ర అభివృద్ధి%-%నియో పోలిస్ సెజ్‌కు తాగునీటి సరఫరాతో



పాటు మురుగునీటి వ్యవస్థను అభివృద్ధి చేసే ప్రాజెక్టుకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. రూ.298 కోట్లతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసి 13 లక్షల మంది జనాభాకు లబ్ధి కలిగించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# సిఎం రేవంత్‌తో 9 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ

కప్పుకోలేదన్నద్నది వీరి వాదన. ఇదే కోణంలో స్పీకర్‌కు లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన ఎమ్మెల్యేల మాదిరిగా మిగతా వారు కూడా సమాధానం ఇవ్వాలని ఈ సందర్భంగా నిర్ణయించినట్లు సమాచారం. వివిధ సమావేశాలకు వెళ్ళినప్పుడు వేర్వేరు పార్టీల కార్యకర్తలు ఉత్సాహంగా కండువా కప్పుతుంటారని, గుళ్ళు గోపురాలకు వెళ్ళినప్పుడు కూడా గౌరవపూర్వకంగా కండవా కప్పుతుంటారన్న అంశాన్నీ స్పీకర్‌కు సమర్పించే సమాధానంలో పేర్కొనాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇంకా ఈ విషయమై న్యాయ నిపుణులతో సలహా తీసుకోవాలని ముఖ్యమంత్రి వారికి సూచించినట్లు తెలిసింది. అయితే తమ పార్టీ ఎమ్మెల్యేలు 10 మంది కాంగ్రెస్‌లో చేరినందున రాజ్యాంగంలోని పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ నేతలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల గురించి పూర్తి ఆధారాలతో స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తే కనీసం వారికి నోటీసులు కూడా ఇవ్వలేదని బిఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టులో వాదన వినిపించారు. అనర్హత పిటిషన్లపై వాదనలు విన్న సుప్రీం కోర్టు ఈ వ్యవహారంపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సూచించింది.

**ఎలా జాప్యం చేయవచ్చు..**

పది మంది ఎమ్మెల్యేలు ఒకేసారి కాకుండా వేర్వేరుగా కాంగ్రెస్‌లో చేరారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కార్యాలయం నుంచి వచ్చిన నోటీసులకు ఈ నెల 2వ తేదీలోగా సమాధానం ఇవ్వాల్సి ఉండగా, తమకు ఈ గడువు సరిపోదని, మరో 10 రోజుల గడువు కావాలని ఎమ్మెల్యేలు కోరారు. స్పీకర్ నుంచి వచ్చిన నోటీసులకు సమాధానాలు వేర్వేరు తేదీల్లో అందజేయాలని భావించారు. స్పీకర్ వద్ద విచారణ ప్రారంభమైన తర్వాత ఎమ్మెల్యేల తరఫు న్యాయవాది గడువు కోరాలని, ఇలా పది మంది ఎమ్మెల్యేల తరఫున విచారణ వేర్వేరు నెలల్లో ప్రారంభం కావడంతో, అంత తొందరగా తుది నిర్ణయం తీసుకోకుండా జాప్యం జరిగేందుకు అవకాశం ఉంటుందన్న ఆలోచన చేశారు. పైగా తాము ప్రజా సమస్యలపైనే ముఖ్యమంత్రిని కలిసామని, ఎమ్మెల్యేగా తమ హక్కు అని చెప్పేందుకు అవకాశం ఉందన్న వాదన బలంగా వినిపించినట్లయితే స్పీకర్ ఆ వాదనతో సంతృప్తి చెంది కేసు కొట్టి వేసేందుకు అవకాశం ఉంటుందన్న అంశంపై చర్చించారు.

**సుప్రీం కోర్టు ఏం చెప్పబోతున్నారు?**

మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పీకర్‌కు సూచన చేసినందున, ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించడం జరిగిందని, వారు మరో పది రోజుల గడువు కోరారని, విచారణ కూడా చేపట్టామని చెప్పేందుకు ఆస్కారం ఉందని వారు భావించినట్లు తెలిసింది.

**సురేష్ రెడ్డి స్పీకర్‌గా ఉన్నప్పుడు..**

ప్రస్తుత బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కెఆర్ సురేష్ రెడ్డి లోగడ అంటే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో స్పీకర్‌గా ఉన్నప్పుడు ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్లపై సుదీర్ఘంగా విచారణ



కొనసాగించి, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేందుకు ఒక రోజు ముందు ముగ్గురు ఎమ్మెల్యేలపై మాత్రమే అనర్హత వేటు వేసి, మిగతా ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించలేదని తేల్చడం గురించి కూడా ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

**ఆందోళన వద్దన్న సిఎం రేవంత్**

ఇదిలాఉండగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చినట్లు తెలిసింది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం ముగిసిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తాము పార్టీ ఫిరాయించలేదని, బిఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని చెప్పారు. నియోజకవర్గాల్లోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరామని వారు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు పార్టీ అధినాయకత్వం అనుమతి పొందారా? అని ప్రశ్నించగా, ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసేందుకు కూడా అనుమతి తీసుకోవాలా? అని వారు ఎదురు ప్రశ్నించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో కడియం శ్రీహరి మినహా మిగతా వారంతా ముఖ్యమంత్రిని కలిసారు.

**ఫిరాయింపు ఎమ్మెల్యేలు వీరే:**

తెల్లం వెంకట్రావు (భద్రాచలం), 2) ప్రకాశ్ గౌడ్ (రాజేంద్ర నగర్), 3) బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల్), 4) మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), 5) అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), 6) పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), 7) సంజయ్ కుమార్ (జగిత్యాల), 8) కాలె యాదయ్య (చేవెళ్ళ), 9) దానం నాగేందర్ (ఖైరతాబాద్), 10) కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్).



# అలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వం మారాలేమో!

సంస్థాన్ నారాయణపురం: తనకు అన్యాయం జరిగినా ఊరుకున్నానని, కాని ప్రజలకు అన్యాయం జరిగితే మాత్రం ఊరుకోనని, ఎంతదూరమైనా వెళతాననిమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ట్రిపుల్ ఆర్ రద్దయినా సరే భూ నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వనని భరోసా ఇచ్చారు. యాదాద్రి భువనగి రి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేం ద్రంలోని రా ఘవేంద్ర ఫంక్షన్ హాలులో త్రిపుల్ ఆర్ దక్షిణ భాగానికి సంభంధించిన భూ నిర్వాసితులతో ఆదివారం ఎమ్మెల్యే రాజ్‌గోపాల్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారితే ఉత్తర భాగం మారాలి, ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమో అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలే తన బలం.. బలగమని వారి కోసం ఎ లాంటి పోరాటానికైనా సిద్దమని, అందుకు ప్రజలు కూడా సిద్ధంగా ఉండాలని కోరారు. నేను అధికార పార్టీ ఎమ్మెల్యేనైనా సరే ప్రజలకు మాత్రం అన్యాయం జరగనివనన్నారు. నేను లాలూచీపడి సిఎం దగ్గరకు వెళ్లి పదవి ఇస్తుంటే చప్పుడు చేయకుండా కూర్చోనని, నాకు ఈ ప్రాంత ప్రజలే ముఖ్యమని సిఎంకు చెబుతానని చెప్పారు. భూమికి, రైతుకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుందని, అది వి డదీయలేనిదని, భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదని అది స్టేటస్ అని అన్నారు. త్రిపుల్ ఆర్‌లో మునుగోడు ప్రజలే ఎక్కువ భూమిని కోల్పోతున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని, అవసరమైతే కేంద్ర మంత్రులను కలుస్తానని చెప్పారు. మీకు న్యాయం జరిగే వరకు మీతో కలిసి పోరాడుతానని రైతులకు భరోసా ఇచ్చారు.



# ‘బందీ ఒప్పందం’పై హమాస్‌కు ట్రంప్ తుది హెచ్చరిక

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా హమాస్‌కు తుది హెచ్చరిక జారీ చేశారు. గాజా నుండి బందీలను విడుదల చేయడానికి ఉద్దేశించిన ఒప్పందాన్ని అంగీకరించాలని ట్రంప్ పాలస్తీనా మిలిటెంట్ గ్రూపు హమాస్‌ను కోరారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సెప్టెంబర్ ఏడున ‘ఇజ్రాయెల్ ప్రజలు నా నిబంధనలను అంగీకరించారు. హమాస్ కూడా అంగీకరించాల్సిన సమయం ఆసన్నమైంది’ అని తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్ పోస్ట్‌లో రాశారు. ‘ఒప్పందాన్ని అంగీకరించకపోతే వచ్చే పరిణామాల గురించి ఇప్పటికే హమాస్‌ను హెచ్చరించాను. ఇది నా తుది హెచ్చరిక, మరొకటి ఉండదు’ అని ట్రంప్ పేర్కొన్నారు. ఇదేవిధంగా విలేకరులతో మాట్లాడిన ఆయన గాజా ఒప్పందానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. ‘గాజాపై మనం త్వరలోనే ఒక ఒప్పందం కుదుర్చుకోబోతున్నాం. బందీల తిరిగి తెచ్చుకుంటామని ఆశిస్తున్నాను. గాజా యుద్ధం మేము పరిష్కరించాలనుకుంటున్న పెద్ద సమస్య’ అని ట్రంప్ అన్నారు. గాజాలో మిగిలిన బందీల గురించి ట్రంప్ మాట్లాడుతూ యుద్ధం 23వ నెలలోకి అడుగుపెడుతున్నందున అక్కడ మిగిలిన బందీల సంఖ్య 20 కంటే తక్కువగా ఉండవచ్చన్నారు. వారిలో చాలామంది చనిపోయి ఉండవచ్చన్నారు. కాగా ఈ ఒప్పందం ప్రకారం హమాస్ దగ్గర మిగిలిన 48 మంది బందీలను ఇజ్రాయెల్ జైలులో ఉన్న వేలాది మంది పాలస్తీనా ఖైదీలకు బదులుగా కాల్పుల విరమణ మొదటి రోజునే విడుదల చేయాలి. కాల్పుల విరమణ సమయంలో యుద్ధాన్ని ముగించడానికి చర్చలు జరపాలి. కాగా ట్రంప్ ప్రతిపాదనను ఇజ్రాయెల్ పరిశీలిస్తోందని ఆ దేశ విదేశాంగ మంత్రి గిడియాన్ సర్ అ?న్నారు. హమాస్ బందీలను విడుదల చేసి, ఆయుధాలను వదిలివేస్తే గాజాలో యుద్ధం ముగించవచ్చన్నారు.

# ఆకాశంలో బ్లడ్‌మూన్

ఈ చంద్ర పరిణామం కన్పించింది. చంద్రుడు 82 నిమిషాల పాటు పూర్తిగా భూమి నీడలో ఉండే క్రమంలో చంద్రమండల వెలుపలి ఎరుపు పొరలు బ్లడ్‌మూన్‌కు ప్రతీకలు అయ్యాయి. ఈ గ్రహణం భారత్‌లోని అన్ని ప్రాంతాల్లోనూ నెలకొంది. అయితే మబ్బులు పట్టిన దశలో చంద్రుడి గ్రహణ దృశ్యాలను మామూలు కంటితో చూడలేకపోయారు.

## రిజర్వేషన్లకు చట్టబద్ధత తర్వాతే ఎన్నికలకు

విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం సాధించిందని పేర్కొన్నారు. అయితే ఆ బిల్లును గవర్నర్ కేంద్రానికి పంపితే అక్కడ చట్టం చేయడానికి సహకరించాల్సిన బండి సంజయ్, కిషన్‌రెడ్డి అడ్డు తగులుతున్నారన్నారు.

**అమలు చేసి తీరుతాం..**

‘కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావులు బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడితే అర్థం ఉంటుంది కానీ, బండి సంజయ్ మున్నూ రు కాపు.. అయినా దేశ్‌ముఖ్‌లా వ్యవహరిస్తున్నారు’అని మహేశ్‌గౌడ్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి.. రెడ్డి అయినా బీసీల కోసం కష్టపడుతున్నారన్నారు. ధర్మపురి అర్వింద్ బీసీ ల గురించి మాట్లాడడం లేదని, ఈటల రాజేందర్ ముఖం చాటేశారని విమ ర్శించారు. బండికి పౌరుషం ఉంటే మోదీ, అమిత్‌షాలను ఒప్పించి రెండు బిల్లులు, ఒక ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత ఇప్పించాలని డిమాండ్ చేశారు.

బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు ఎన్నికల్లో దేవుడి పేరుతో ఓట్లడుక్కునే బిచ్చగాళ్ల ని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎంపీ సురేశ్‌షెట్కార్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, మదన్ మోహన్‌రావు, తోట లక్ష్మీకాంతరావు, భూపతిరెడ్డి, ఆది శ్రీని వాస్, వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో దీనస్థితికి గురుకులాలు

గురుకుల విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిస్తే, రేవంత్ రెడ్డి పాలనలో నరక కూపాలుగా మారాయని ఆరోపించారు. నాడు 294గా ఉన్న గురుకులాల సంఖ్యను 1024కి పెంచిన ఘనత కెసిఆర్‌ది అని పేర్కొన్నారు. గురుకులాల్లో లక్ష 90 వేలుగా ఉన్న విద్యార్థుల సంఖ్యను ఆరున్నర లక్షలకు పెంచి కెసిఆర్ నాణ్యమైన విద్యను అందించారని అన్నారు. విద్యపై చేసే వ్యయాన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించిన కెసిఆర్ గురుకులాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి దిగజారిందని, ఇది మీ అసమర్థత పాలనకు మరో నిదర్శనం అని వ్యాఖ్యానించారు. గురుకులాలంటే సిఎం రేవంత్‌రెడ్డికి ఎందుకు అంత చిన్న చూపు..? అని అడిగారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి గాడితప్పిన గురుకుల విద్యా వ్యవస్థపై శ్రద్ధ వహించాలని, తక్షణమే గురుకులాల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. 2500 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలను చెల్లించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# వరంగల్‌లో భారీ వర్షం

వెళ్లడానికి ప్రయత్నం చేయగా బస్సు మధ్యలోనే ఆగిపోయింది దాంతో బస్సులో ఉన్న ప్రయాణికులు బయటికి వెళ్లలేని పరిస్థితులు ఉండగా ఇంతే జార్ గంజి పోలీసులకు సమాచారం అందిటంతో వారు హుటాహుటినా ఆ ప్రాంతానికి చేరుకొని ప్రయాణికులను ఛాతి వరకు నిండుకొని ఉన్న నీళ్ల నుండి తాళ్ల సహాయంతో బయటకు పంపించారు. వరంగల్ చౌరస్తాతో పాటు, హంటర్ రోడ్డు, హనుమకొండ చౌరస్తా, కాకాజీ కాలనీ రోడ్లన్నీ వర్షనీటితో మునిగిపోయాయి. హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రై సిటిలోని భారీ అంతస్తులోని సెల్లార్ల లోకి భారీగా నీరు చేయడం వల్ల సెల్లార్లో ఉన్న వాహనాలన్నీ నీట మునిగిపోయాయి. ఆదివారం కురిసిన భారీ వర్షానికి ఎలాంటి ప్రాణం నష్టం జరిగనప్పటికీ ఆస్తి నష్టం భారీ ఎత్తున జరిగినట్లు వ్యాపార వాణిజ్య వర్గాలు పేర్కొంటున్నాయి. ఇలా ఉండగా వరంగల్ ఉమ్మడి జిల్లాలోని నర్సంపేట ములుగు మహబూబాద్ జనగామ పరకాల ప్రాంతాల్లో ఉదయం మోస్తరు వర్షం కురిసింది.

## నెల్లుట్ల రమాదేవికి కాళోజీ పురస్కారం

### ఈ నెల 9న రవీంద్రభారతిలో పురస్కార ప్రదానం



హైదరాబాద్ : ప్రతిష్టాకర ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు సాహితీ పురస్కారానికి ప్రముఖ రచయిత్రి, కాలమిస్ట్ నెల్లుట్ల రమాదేవిని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం కాళోజీ జయంతి సందర్భంగా అందిస్తున్న ఈ పురస్కారాన్ని 20 25వ సంవత్సరానికి నెల్లుట్ల రమాదేవిని వరించింది. కాళోజీ సాహితీ పుర స్కార గ్రహీత ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ అధ్యక్షతన నిపుణుల కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నెల్లుట్ల రమాదేవిని 2025వ సంవత్సరపు కాళోజీ సాహితీ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ నెల 9న సాయంత్రం రవీంద్రభారతిలో కాళోజీ జయంతి ఉత్సవాల సంద ర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం వేడుకల వేదికపై ఈ పురస్కారాన్ని ఆమెకు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఇలా ఉండగా ఈ పురస్కారానికి ఎంపికైన నెల్లుట్ల రమాదేవిని, అలాగే ఎంపిక చేసిన కమిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.

## బిఆర్ఎస్‌లోనే ఉన్నాను..

## ఏ పార్టీ కండువా కప్పుకోలేదు: బండ్ల

హైదరాబాద్: స్పీకర్ నోటీస్‌కు సమాధానం ఇచ్చానని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. తాను బిఆర్ఎస్‌లోనే ఉన్నానని, ఇదే అంశాన్ని స్పీకర్ నోటీస్‌కు సమాధానంగా పంపానని, ముఖ్యమంత్రిని కలిసిన వివరాలు పొందు పరిచానని, తాను ఏ పార్టీ కండువా కప్పుకోలేదని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ఎం ఎల్ఎలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలె యాదయ్య, సంజయ్ కుమర్, కృష్ణమోహన్, మహిపాల్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, అరికెపూడి గాంధీ, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలు కాంగ్రెస్ పార్టీలో చేరారని వారిపై అనర్హత వేటు వేయాలని ఆ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని స్పీకర్ కు సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసింది. దీంతో సదరు ఎంఎల్ఎలకు స్పీకర్ నోటీసులు పంపించారు.

# ఎస్సీ అసోసియేషన్ విఘ్నేశ్వరుని లడ్డువేలం పాటల విజేతలు





మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ హర్షిన్ భాస్తి లో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను ఈరన్ గణేష్ , సాయి 5,15001/- ల కు ఈరన్ గణేష్, సాయి దక్కించుకున్నారు. అదేవిధంగా కలశం చెంబును 1,20,001/- ల కు ఈరన్ రాజు,జ్ఞానేశ్వర్ కైవాసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహెరీత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

# 75, 000/- వేలకు లడ్డూను కైవసం చేసుకున్న శ్రీనివాస్ యాదవ్



మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్ లో ని గుట్టల బేగంపేట్ యూత్ అసోసియేషన్ గణేష్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి లడ్డూ ను శ్రీనివాస్ యాదవ్ 75,000/- రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గుట్టల బేగంపేట్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహెరీత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

# కన్నతండ్రినే కడతేర్చిన కసాయి కొడుకు

## ఇద్దరు అరెస్టు రిమాండ్ కు తరలింపు.. డిఎస్పి సాయిరెడ్డి వెంకటరెడ్డి



కల్వకుర్తి సెప్టెంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని కన్నకొడుకే తండ్రిని చంపిన సంఘటన రాష్ట్రమంతటా కోడైకూస్తుంది. ఈ ఘటన కల్వకుర్తి పట్టణంలోనీ వాసవి నగర్ లో చోటుచేసుకుంది. తండ్రి బాలయ్య (75) తరచుగా కొన్ని సంవత్సరాల నుండి భూమి కోసం కొడుకు బీరయ్య తన తండ్రితో గొడవ పడుతుండేవాడు. గతం కొన్న భూమి కారణమని అదేవిధంగా బీరయ్య కూతురు చావుకు కారణం తన తండ్రేనని తమ అల్లుడితో పథకం ప్రకారం తండ్రిని చంపడం జరిగింది. డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డి.ఎస్.పి సాయిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..కుటుంబం కలహాలతోనే కుమారుడు తండ్రిని హత్య చేశాడని కొడుకు బీరయ్య, అంజి అనే మరో వ్యక్తి ఈ నెల 3న హత్య చేసినట్టు, డీఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.సీసీ కెమెరాల ద్వారా కొడుకు బీరయ్య తండ్రి బాలయ్యను కర్రతో కొట్టడంతో అక్కడికక్కడే కిందపడి చనిపోయాడని కల్వకుర్తి లో ఉన్న తన బామ్మర్ది అంజినీ కారుతో రమ్మని మృతదేహాన్ని కారు డిక్కీలో వేసుకొని డిండి చింతపల్లి వాగు దగ్గర కారును నిలుపుకొని చీకటి పడ్డాక కొడుకు బీరయ్య అక్కడికి వచ్చి తండ్రి శవం రంపంతో మెడను కోసి తల,మొండెం వేరు చేసి చెవులకు ఉన్న బంగారం తీసుకొని మొండాన్ని డిండి చింతపల్లి వాగులో తలను డిఎల్ఐ కాలువలో వేసి అక్కడి నుండి పరారయ్యారు. నమ్మదగిన సమాచారంతో వారిని పట్టుకుని రిమాండ్ కి పంపిస్తామని డిఎస్పి వెంకట్ రెడ్డి వెల్లడించారు. కల్వకుర్తి సిఐ నాగార్జునసాగర్, ఎస్సై మాధవరెడ్డి, వంగూరు ఎస్సై మహేష్, ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి, సిబ్బందిని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వారిని అభినందించారు.

# విఘ్నేశ్వర స్వామి లడ్డు వేలం పాట 3,52,000 కు నాగేశ్వర్ గౌడ్ కైవసం..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ యూత్ అసోసియేషన్ అద్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మియాపూర్ వాస్తవ్యులు, ఓ బి సి అధ్యక్షుడు రంగారెడ్డి జిల్లా అర్బన్ రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ లడ్డు వేలం పాటలో 3,52,000 రూపాయలకు దకించుకున్నారు.లడ్డూ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా అందుకొన్నారు. మరోక లడ్డూ లక్కీ డ్రా లో కలల్ శుభాన్ గౌడ్ కి రావటం జరిగింది.ఈ కార్యక్రమంలో బండారు రాంచందర్ ముదిరాజ్,రాచమల్ల వెంకటేష్ గౌడ్, వీరమల్ల వీరేందర్ గౌడ్, బండారు అశోక్ ముదిరాజ్, రాచమల్ల కృష్ణ గౌడ్, వీరమల్ల ప్రవీణ్ గౌడ్, వీరమల్ల ప్రశాంత్ గౌడ్, తాండ్ర రాజు గౌడ్, లక్ష్మీనారాయణ ముదిరాజ్,బండారు గోపాల్ ముదిరాజ్,రాచమల్ల భాస్కర్ గౌడ్,యెల్లంకి శ్రీనివాస్ గౌడ్, ఎలియాస్ షరీఫ్,బందరు మోహన్ ముదిరాజ్,బండారు మహేందర్ ముదిరాజ్, తాండ్ర రాంచందర్ గౌడ్,మన్నె సురేష్ ముదిరాజ్, మన్నె విజయ్ ముదిరాజ్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, కందికొండ శ్రీనివాస గౌడ్,తాండ్ర శంకర్ గౌడ్,తాండ్ర రమేష్ గౌడ్, మునికొండ రాజు,శ్రీశైలం ముదిరాజ్, మన్నె నరేందర్ ముదిరాజ్, తధితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి నూతన కార్యవర్గానికి నియామక పత్ర అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 7 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల పద్మశాలి నూతన కార్యవర్గానికి సంబంధించిన నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ ఆదివారం మండల నూతన అధ్యక్షులు గాజెంగి అశోక్ కు అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షున్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తుమ్మ రాజేశం, మండల ఉపాధ్యక్షులు బోగ రాజశేఖర్, ప్రదాన కార్యదర్శి పారిపెల్లి నారాయణ, కోశాధికారి ఎనుగందుల గణేష్, సహయ కార్యదర్శి కడకుంట్ల మనోహర్, ప్రచార కార్యదర్శి శ్రీపతి లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు పారిపెల్లి సత్యనారాయణ, గాజంగి దుబ్బరాజం, చిలుక సంజీవ్, వాసల రమేష్, మిట్టపల్లి రాజేందర్, సామల్ల మహేష్, అనుమల్ల భూమేశ్వర్, చిలువేరి రామస్వామి, గాజంగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్ణిమ పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 7

ఆదివారం (భానువాసరే ) భాద్రపద మాసం శుక్ల పక్షం, పూర్ణిమ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం %-% సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.అష్టమి పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, నాయిని విద్యాసాగర్ రావు, వడ్ల గట్ట శంకర్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, రాజేష్, ధనూరి సాయికృష్ణ, చెన్నూరి శ్రీధర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# మైతాపూర్ లో శ్రీరామ ఆదర్శ జీవన ప్రచార రథయాత్రకు ఘన స్వాగతం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 7: జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో అయోధ్య నుండి వచ్చిన శ్రీరామ ఆదర్శ జీవన ప్రచార రథయాత్ర రామ రథానికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. హనుమాన్ విగ్రహం సమీపం నుండి ప్రారంభమైన ఈ రథయాత్రకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. గ్రామ పురవీధుల గుండా రామ రథం సంచరించగా భక్తులు అందరికీ శ్రీరామ దర్శన భాగ్యం కలి గింది. ఈ సందర్భంగా పండితులు అయోధ్య రాముని అక్షింతలతో భక్తులకు ఆశీర్వాదాలు అందించారు. హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు బూస గంగ మల్లయ్య, జగదీశ్వర్, గోపి రాజిరెడ్డి, తలారి రాజేష్, తొగిటి లక్ష్మీనారాయణ, గన్నె రాజిరెడ్డి, శివనీతి కిష్టయ్య, భీమనాతి గంగాధర్, పాలడుగు లింగారెడ్డి, బాల పెల్లి సంజీవరెడ్డి, మోత్కూరి శ్రీను, పాలడుగు సంజీవరెడ్డి, సూర్యమ్మ, శివనీతి రమ్య, భీమనాతి స్వప్న తదితర భక్తులు పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి కరాటే లో బంగారు పథకాలు సాధించిన రాయికల్ విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 7 : కరీంనగర్ లోని రెవెన్యూ భవన్లో జరిగిన 3వ రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కుంగ్ ఫు మరియు కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో జగిత్యాల జిల్లా రాయికల్ నుండి మాస్టర్ కనుక ప్రభాకర్ మరియు ప్రవీణ్ కుమార్ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు 19 బంగారు పతకాలు సాధించారు. పడకంటి జాహ్నవి (స్పారింగ్ ), యశోద సాహిత్య (స్పారింగ్ ), కనుక అశ్విత్నంద (స్పారింగ్ ), ఇంద్రాల చైత్రిక (స్పారింగ్ ). ఉట్నూరి జాహ్నవి (ఇటిక్యాల ), గోసికొండ విష్ణుప్రియ, చిలివేరి సమన్వి, చిలివేరి విహాన్, రాజారపు శివాని, రాజారపు నిత్యశ్రీ, బండపెల్లి మానిరుథ్, బొమ్మకంటి రుగ్వేద్, స్థంభం పావని, బూర్గుల శ్రీకృతి, పటేల్ మిశ్రీ, కడకుంట్ల సాత్విక్, కనుక వికాన్షి, పెరుమండ్ల విశ్వర్షి, పెరుమండ్ల విహారి కటాస్ విభాగాలలో పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు.



# అంబేద్కర్ యూత్ అసోసియేషన్ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటల విజేతలు..



మాదాపూర్ వార్త మిర్రర్ : శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని రామచంద్రపురం పరిధిలోని అంబేద్కర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను షామ్లెట్ నర్సింగ్ 45000/- ల కు దక్కించుకున్నారు. రెండవ లడ్డూ కొంపల్లి నాగరాజు 36,500/-ల కు దక్కించుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు నిర్వహించిన లక్కీ డ్రా లో దప్పు ప్రణయ్ లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహెరీత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుని సన్మానించిన పోపా సంఘం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 7 : ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన జగిత్యాల జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయురాలుగా రాయికల్ మండలం తాట్లవాయి ప్రభుత్వ పాఠశాల కు చెందిన ఆడెపు సుజాతను రాయికల్ మండలం పోపా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండలం పోపా అధ్యక్షులు దాసరి రామస్వామి, ప్రధాన కార్యదర్శి సిరిపురం మహేష్, కోశాధికారి దాసరి కృష్ణ హరి, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, పోపా సభ్యులు గాజేంగి రాజేశం, గుట్ట సత్యనారాయణ, కటకం భూమేశ్వర్, తాటిపాముల రమేష్,కల్పన, లక్ష్మి, చంద్రకళ, స్వప్న,మహేష్, ఉష కోల రాము,సురేందర్, రాజ్ కిరణ్, రమేష్,నరేష్, మధు, మచ్చ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ చిన్మయిల్ అంజిరెడ్డికి, తపస్ నరేందర్ రావు కు ఘన సన్మానం భగవద్గీత ప్రదానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 7 : ఉపాధ్యాయ దినోత్సవ అవార్డుల ప్రదానోత్సవానికి అతిథిగా జగిత్యాల జిల్లాకు వచ్చిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్మయిల్ అంజిరెడ్డి కి, ఈ నెల ఉద్యోగ విరమణ చేయనున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు అయిలేని నరేందర్ రావ్ లకు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సంఘ పక్షాన రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అభినందనలు తెలియజేస్తూ ఘనంగా శాలువాతో సత్కరించి భగవద్గీత ప్రధానం చేసారు. ఉపాధ్యాయుల సమస్యలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకపోవడంతో ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వానికి ఆర్థిక భారం ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినిపెల్లి ఆనంద రావు, తెలంగాణ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు అడ్లగట్ట గంగాధర్, జిల్లా శాఖ అధ్యక్షులు నూనావత్ రాజు, గడ్డం మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రావు, రమేష్, వసంతరావు, రజనీకాంత్, కట్ట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# శివాజీ యూత్ ఆధ్వర్యంలో వినాయకునికి ఘనంగా పూజలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 07చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి గాంధీ పార్క్ ఆవరణలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద ఆదివారం రోజున మధ్యాహ్నం అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. శివాజీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్ మండపం వద్ద వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించి తదనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. చౌటుప్పల్ పురవీధుల గుండా వినాయక ఊరేగింపు చేసి నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీ అధ్యక్షుడు గుజ్జుల సురేందర్ రెడ్డి, వినాయక ఉత్సా కమిటీ అధ్యక్షులు బత్తుల శ్రీశైలం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాసరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్ గౌడ్,మంచికంటే భాస్కర్ గుప్తా, డాకోజీ లక్ష్మీనారాయణ,తాడూరి పరమేష్,రామాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,ఊడుగు వెంకటేష్ గౌడ్, కాసుల వెంకటేశం,రాజాపేట అశోక్ గౌడ్, డాక్టర్ మంచికంటే వెంకటేశ్వర్లు,కాట్రగడ్డ శ్రీనివాస్,పోలోజు భాస్కర్ చారి,బొడ్డు రాజేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు....



# శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటల విజేతలు..

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని సైబర్ హిల్స్ లో ని పరిధిలోని శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి లడ్డూ ను శివ పాలమూరు (డైరెక్టర్ ) 62000/- ల కు దక్కించుకున్నారు. . ఈ సందర్భంగా శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

# 3 హ్యాట్రిక్‌లతో రికార్డ్.. కట్‌చేస్తే.. రిటైర్మెంట్‌తో షాకిచ్చిన టీమిండియా ప్లేయర్..



ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా ఉన్న మిశ్రా, చివరిసారిగా 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడాడు. 162 మ్యాచ్‌ల్లో 174 వికెట్లతో ఏడో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. లీగ్ చరిత్రలో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్ మిశ్రా. లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా గురువారం అన్ని రకాల క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అతను 2017లో ఇంగ్లాండ్‌తో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. 42 ఏళ్ల మిశ్రా 2003లో బంగ్లాదేశ్‌లో జరిగిన వన్డే ముక్కోణపు సిరీస్ సందర్భంగా అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. మిశ్రా భారత జట్టు తరపున 22 టెస్టులు, 36 వన్డేలు, 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్‌గా నిలిచాడు. ఇవి కూడా చదవండి 13 బంతుల్లో బీభత్సం.. 538 స్ట్రైక్‌రేట్‌తో చరిత్ర చూడని ఊచకోత25 సంవత్సరాలు ఎంతో చిరస్మరణీయమైనవి..ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్‌లో తన రిటైర్మెంట్ ప్రకటనను పోస్ట్ చేశాడు. సోషల్ మీడియా పోస్ట్‌లో "క్రికెట్‌లో నా ఈ 25 సంవత్సరాలు చిరస్మరణీయమైనవి. ఈ సమయంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ, హర్యానా క్రికెట్ అసోసియేషన్, సహాయక సిబ్బంది, నా సహచరులు, నా కుటుంబ సభ్యులకు నేను చాలా కృతజ్ఞుడను" అంటూ చెప్పుకొచ్చాడు."నేను ఎప్పుడు, ఎక్కడ ఆడినా ఈ ప్రయాణాన్ని చిరస్మరణీయంగా మార్చిన అభిమానుల ప్రేమ, మద్దతుకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. క్రికెట్ నాకు లెక్కలేనన్ని జ్ఞాపకాలను, అమూల్యమైన పాఠాలను ఇచ్చింది. మైదానంలో గడిపిన ప్రతి క్షణం నా జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకంగా మారింది" అని ఆయన అన్నారు.ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా ఉన్న మిశ్రా, చివరిసారిగా 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడాడు. 162 మ్యాచ్‌ల్లో 174 వికెట్లతో ఏడో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. లీగ్ చరిత్రలో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్ మిశ్రా. ఐపీఎల్‌లో వివిధ జట్లకు ఆడుతూ అతను మూడు హ్యాట్రిక్‌లు సాధించాడు. 2008లో ఢిల్లీ డేర్‌డెవిల్స్, 2011లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ మరియు 2013లో సన్‌రైజర్స్ హైదరాబాద్.

# షాకింగ్ న్యూస్.. టీమిండియాలో ఒకేసారి ఐదుగురు రిటైర్మెంట్.. కారణం ఏంటంటే!

2025లో భారత క్రికెటర్ల రిటైర్మెంట్ సందడి ఆగడం లేదు. ఈ సంవత్సరం వరుసగా చాలా మంది ఆటగాళ్లు క్రికెట్‌కు వీడ్కోలు చెబుతున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత, చతేశ్వర్ పుజారా కూడా రిటైర్ అయ్యాడు. ఇక గురువారం, సెప్టెంబర్ 4న, అమిత్ మిశ్రా కూడా అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత క్రికెటర్ల రిటైర్మెంట్ పరంపర 2025లో ఇంకా కొనసాగుతోంది. ఈ ఏడాది చాలా మంది ఆటగాళ్లు క్రికెట్‌కు గుడ్ బై చెప్పారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత, చతేశ్వర్ పుజారా కూడా రిటైర్మెంట్ తీసుకున్నాడు. తాజాగా ఈరోజు సెప్టెంబర్ 4న, అమిత్ మిశ్రా కూడా అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ ఏడాది టీమిండియా నుంచి ఐదుగురు ఆటగాళ్లు అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యారు. రోహిత్, విరాట్ రెండు ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యారు. 2025లో పలువురు భారత క్రికెటర్లు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. వరుణ్ ఆరోన్, వృద్ధిమాన్ సాహా, చతేశ్వర్ పుజారా తర్వాత, ఇప్పుడు అమిత్ మిశ్రా కూడా టెస్ట్, వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు.వరుణ్ ఆరోన్‌భారత మాజీ ఫాస్ట్ బౌలర్ వరుణ్ ఆరోన్ జనవరి 10, 2025న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. వరుణ్ టీమిండియా తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. అదేవిధంగా, చివరిసారిగా నవంబర్, 2015లో భారత టెస్ట్ జట్టులో కనిపించాడు.వృద్ధిమాన్ సాహా భారత వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ వృద్ధిమాన్ సాహా ఫిబ్రవరి 1, 2025న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ ఆటగాడు భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. అదేవిధంగా, డిసెంబర్, 2021లో చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు.రోహిత్ శర్మభారత టెస్ట్, టీ20 జట్ల మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అదేవిధంగా, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తర్వాత, భారత్ ఇంగ్లాండ్ పర్యటనకు ముందు మే 7న టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ తీసుకున్నాడు.విరాట్ కోహ్లీభారత స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా టీ20,



టెస్ట్ ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాడు. కోహ్లీ కూడా టీ20 ప్రపంచ కప్ 2024 తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అదేవిధంగా, రోహిత్ టెస్ట్ రిటైర్మెంట్ తీసుకున్న ఐదు రోజుల తర్వాత, మే 12న టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ తీసుకున్నాడు.చతేశ్వర్ పుజారాచతేశ్వర్ పుజారా ఆగస్టు 24న అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. పుజారా సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ఈ విషయాన్ని తెలియజేశాడు. పుజారా భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ జూన్, 2014లో ఆడాడు. అదేవిధంగా జూన్, 2023లో ఆస్ట్రేలియాపై చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు.అమిత్ మిశ్రా భారత బౌలర్ అమిత్ మిశ్రా ఈరోజు సెప్టెంబర్ 4న టెస్ట్, వన్డే, టీ20 అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అమిత్ మిశ్రా భారత్ తరపున చివరి వన్డే అక్టోబర్, 2016లో.. చివరి టెస్ట్ డిసెంబర్, 2016లో.. చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఫిబ్రవరి, 2017లో ఆడాడు. టీమిండియా నుంచి చాలా కాలంగా దూరంగా ఉన్న అమిత్ మిశ్రా ఇప్పుడు 2025లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

# ఆసియా కప్ ముందు బీసీసీఐ సంచలన నిర్ణయం.. రూ.400 కోట్లకు పైగా సంపాదించే ప్లాన్

బీసీసీఐ, డ్రీమ్ 11 మధ్య ఉన్న స్పాన్సర్‌షిప్ ఒప్పందం ఇప్పుడు రద్దు అయింది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన క్రికెట్ బోర్డు ఇప్పుడు కొత్త స్పాన్సర్ కోసం చూస్తోంది. టీమిండియా ఆసియా కప్‌లో స్పాన్సర్ లేకుండానే ఆడవచ్చు. కానీ, ఈలోపు బీసీసీఐ ఒక పెద్ద నిర్ణయం తీసుకుంది. బీసీసీఐ టీమిండియాను స్పాన్సర్ చేయడానికి బేస్ ధరను పెంచింది. బీసీసీఐ, డ్రీమ్11 మధ్య ఒప్పందం ముగిసింది. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన క్రికెట్ బోర్డు అయిన బీసీసీఐ కొత్త స్పాన్సర్ కోసం చూస్తోంది. నివేదికల ప్రకారం.. ఆసియా కప్‌లో టీమిండియా స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగనుంది. అయితే, ఈ సమయంలో బీసీసీఐ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. టీమిండియాను స్పాన్సర్ చేయడానికి కనీస ధరను పెంచింది. ఇప్పుడు టీమిండియాకు స్పాన్సర్ కావాలనుకునే ఏ కంపెనీ అయినా, ప్రతి ద్వైపాక్షిక సిరీస్ మ్యాచ్‌కు రూ.3.5 కోట్లు చెల్లించాలి. అదే ఐసీసీ, ఆసియా కప్ టోర్నమెంట్ల మ్యాచ్‌లకు ఈ మొత్తం రూ.1.5 కోట్లు ఉంటుంది.డ్రీమ్11 ఎంత ఇచ్చేది?బీసీసీఐ, డ్రీమ్11 మధ్య ఒప్పందం 2026 వరకు ఉంది. ఈ ఒప్పందం ప్రకారం, డ్రీమ్11 ద్వైపాక్షిక మ్యాచ్‌లకు రూ.3.17 కోట్లు, టోర్నమెంట్ మ్యాచ్‌లకు రూ.1.12 కోట్లు చెల్లించేది. ఇప్పుడు బీసీసీఐ ఈ మొత్తాలను దాదాపు రూ.30 నుంచి 40 లక్షలు పెంచింది. ఈ కొత్త మొత్తం మార్కెట్ రేట్ల కంటే ఎక్కువ అని తెలుస్తోంది. ద్వైపాక్షిక మ్యాచ్‌లకు బీసీసీఐ ఎక్కువ డబ్బు తీసుకుంటుంది. ఎందుకంటే ఈ మ్యాచ్‌లలో కంపెనీ పేరు ఆటగాళ్ల జెర్సీ ఛాతీ భాగంలో ఉంటుంది. అయితే ఐసీసీ, ఆసియా కప్ వంటి ఈవెంట్లలో ఇది సాధ్యం కాదు. ఈ టోర్నమెంట్‌లలో స్పాన్సర్ పేరు ఆటగాళ్ల స్లీవ్‌లపై మాత్రమే ఉంటుంది.రూ.400 కోట్లకు పైగా ఆదాయం..బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రూ.400 కోట్లకు పైగా ఆదాయం లభించే అవకాశం ఉంది. బీసీసీఐ రాబోయే మూడు సంవత్సరాలకు స్పాన్సర్‌షిప్ కోసం చూస్తోంది. ఈ కాలంలో మొత్తం 130 మ్యాచ్‌లు ఉంటాయి. వీటిలో టీ20 ప్రపంచ కప్ 2026, వన్డే




ప్రపంచ కప్ 2027 కూడా ఉన్నాయి. ఈ 130 మ్యాచ్‌ల నుంచి బోర్డుకు మొత్తం రూ.400 కోట్లకు పైగా ఆదాయం రావచ్చు.కొత్త స్పాన్సర్ ఎప్పుడు వస్తుంది? బీసీసీఐ టైటిల్ స్పాన్సర్ కోసం బిడ్‌లను సెప్టెంబర్ 16న ఆహ్వానించింది. దీని అర్థం సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్‌లో టీమిండియా స్పాన్సర్ లేకుండానే ఆడుతుంది. బీసీసీఐ ఇటీవల స్పాన్సర్‌షిప్ కోసం కంపెనీల నుంచి దరఖాస్తులను కోరింది. ఇందులో గేమింగ్, బెట్టింగ్, క్రిప్టోకరెన్సీ, పొగాకు కంపెనీలపై స్పష్టంగా నిషేధం విధించింది. దీనికి తోడు, ప్రస్తుతం స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు ఉన్న స్పోర్ట్స్‌వేర్ బ్రాండ్లు,

# అరువు తెచ్చుకున్న బ్యాట్‌తో సెంచరీ.. కట్‌చేస్తే.. మోడల్ సూసైడ్ కేసులో విచారణ.. ఆ టీమిండియా క్రికెటర్ ఎవరంటే?

భారత టీ20ఐ జట్టులో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా బరిలోకి దిగుతోన్న అభిషేక్ శర్మ అరువు తెచ్చుకున్న బ్యాట్‌తో సెంచరీ సాధించాడు. ఈ ఆటగాడు 7 మ్యాచ్‌ల్లో 1200 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇప్పుడు అభిషేక్ శర్మ ఆసియా కప్‌లో తన బ్యాట్ పవర్ చూపించేందుకు ఆసక్తిగా ఉన్నాడు. తన రెండవ టీ20ఐ మ్యాచ్‌లో సెంచరీ సాధించిన టీం ఇండియా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మకు 25 ఏళ్లు నిండాయి. జులై 2024లో జింబాబ్వేతో జరిగిన తన రెండవ మ్యాచ్‌లో అతను సెంచరీ చేశాడు. ఈ సమయంలో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అతను అరువు తెచ్చుకున్న బ్యాట్‌తో ఈ సెంచరీ సాధించాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ ఇప్పటివరకు టీ20ఐలో రెండు సెంచరీలు సాధించాడు. దీనికి ముందు కూడా, ఈ ఆటగాడు చాలా అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. అతను కేవలం 7 మ్యాచ్‌ల్లో 1200 కంటే ఎక్కువ పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అతని గురించి ఐదు కీలక విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..తన స్నేహితుడి బ్యాట్‌తో సెంచరీ..అభిషేక్ శర్మ జులై 2024లో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్ ద్వారా తన అంతర్జాతీయ కెరీర్‌ను ప్రారంభించాడు. మొదటి మ్యాచ్‌లో ఖాతా కూడా తెరవలేకపోయాడు. కానీ, రెండవ మ్యాచ్‌లో అద్భుతాలు చేశాడు. తన స్నేహితుడు శుభ్‌మాన్ గిల్ బ్యాట్‌తో అద్భుతమైన సెంచరీ సాధించాడు.అభిషేక్ శర్మ కేవలం 47 బంతుల్లో 8 సిక్సర్లు, 7 ఫోర్లతో 100 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ అభిషేక్ బాల్య స్నేహితుడు. జింబాబ్వేపై అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడటానికి ముందే అభిషేక్ గొప్ప పని చేశాడు. అభిషేక్ శర్మ పుట్టినరోజు సెప్టెంబర్ 4, ఈ సందర్భంగా బీసీసీఐ అతనికి శుభాకాంక్షలు తెలిపింది.విజయ్ మెర్జెంట్ ట్రోఫీలో అద్భుతాలు..అభిషేక్ శర్మ అండర్-16 జట్టులో అద్భుతంగా రాణించాడు. 2015-16లో విజయ్ మెర్జెంట్ ట్రోఫీలో, అభిషేక్ 7 మ్యాచ్‌ల్లో 1200 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను 57 వికెట్లు కూడా పడగొట్టాడు. దీని కారణంగా, అతనికి రాజ్ సింగ్ దుంగార్పూర్ అవార్డు లభించింది.తండ్రి మొదటి కోచ్..టీం ఇండియా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అయిన ఈ వ్యక్తి మూడున్నర సంవత్సరాల వయసులోనే క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. అతని తండ్రి రాజ్ కుమార్ శర్మ అమృతసర్‌లోని స్థానిక క్రికెట్ మైదానంలో అతనికి శిక్షణ ఇచ్చాడు. అతని తండ్రి అండర్-22 నార్త్ జోన్ స్థాయి వరకు ఆడాడు. అతను ప్రారంభంలో అభిషేక్‌కు శిక్షణ ఇచ్చాడు. అతని కెరీర్‌ను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాడు. క్రికెట్ ప్రపంచంలో



వేగంగా పేరు సంపాదించిన అభిషేక్ కూడా ఒక వివాదంలో చిక్కుకున్నాడు.వివాదంలో చిక్కుకున్న అభిషేక్ శర్మ..2024 సంవత్సరంలో, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడిన ఈ ఆటగాడు ఒక వివాదంలో చిక్కుకున్నాడు. మోడల్ తానియా సింగ్ ఆత్మహత్యకు సంబంధించి అభిషేక్‌ను సూరత్ పోలీసులు విచారణ కోసం పిలిచారు. అభిషేక్ తానియా మరణానికి ముందు చాలా నెలలు ఆమెతో పరిచయం కలిగి ఉన్నాడు. అయితే, అభిషేక్ త్వరలోనే ఈ వివాదం నుంచి బయటపడ్డాడు.ఈ విషయంలో అభిషేక్ ముందంజలో..టీం ఇండియా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ తన పేరు మీద ఇలాంటి రికార్డులు చాలా ఉన్నాయి. వీటిని ఇప్పటివరకు ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు. అతను ఐపీఎల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేశాడు. ఐపీఎల్ 2025లో, పంజాబ్ కింగ్స్‌పై కేవలం 55 బంతుల్లో 14 ఫోర్లు, 10 సిక్సర్లతో 141 పరుగులు చేశాడు. ఇది ఇప్పటివరకు ఐపీఎల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు.దీంతో పాటు, అతను టీ20ఐలో భారతదేశం తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరును కూడా చేశాడు. అభిషేక్ ఫిబ్రవరి 2025లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 135 పరుగులు చేశాడు. 2024 సంవత్సరంలో అత్యధిక సిక్సర్లు కొట్టిన తొలి భారతీయుడు అభిషేక్. అతను 42 సిక్సర్లు కొట్టాడు. ఇది కాకుండా, అతను ఇప్పటివరకు టీ20లో 7 సెంచరీలు చేశాడు.

# ఐపీఎల్ ఫ్యాన్స్‌కు బిగ్ షాక్.. టికెట్లపై భారీగా పెరిగిన జీఎస్టీ..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సమయంలో మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళ్లడం ఖరీదైనదిగా మారింది. ఇప్పుడు %ఖూా% టిక్కెట్లపై 40 శాతం జీఎస్టీ విధించనున్నారు. కేంద్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన కొత్త జీఎస్టీ ప్రకారం ఈ మార్పులు చోటు చేసుకున్నాయి. దీని కారణంగా, అభిమానులపై మరింత భారం పడనుంది.: కొత్త వస్తు సేవల పన్ను (%+ూ%) రేట్లు ఇప్పుడు క్రికెట్‌పై కూడా ప్రభావం చూపనున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖూా%) టిక్కెట్లు ఖరీదైనవి కానున్నాయి. దీని కారణంగా, అభిమానులు మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళ్లాలని అనుకుంటే, వారి జేబులపై మరింత భారం పడేలా ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సెప్టెంబర్ 3న న్యూఢిల్లీలో జరిగిన %+ూ% కౌన్సిల్ సమావేశంలో, %ఖూా% టిక్కెట్లపై %+ూ% పెంచాలని నిర్ణయించారు. ఇందులో 12 శాతం పెరుగుదల ఉంది. దీని ప్రభావం %ఖూా% 2026 సమయంలో చూడొచ్చు.టిక్కెట్లపై భారీగా జీఎస్టీ..జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో, ఐపీఎల్ టిక్కెట్లపై 40 శాతం జీఎస్టీ విధించాలని నిర్ణయించారు. గతంలో ఇది 28 శాతం ఉండేది. దీని కారణంగా, ఐపీఎల్ టిక్కెట్లు మరింత ఖరీదైనవి కావొచ్చు. ఇది టికెట్ అభిమానుల జేబులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళితే, టికెట్ కొనడానికి ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది.గతంలో, రూ.1000 విలువైన ఐపీఎల్ టిక్కెట్లపై 28% జీఎస్టీ విధించారు. దీంతో టికెట్ మొత్తం రూ.1280 అయింది. ఇప్పుడు కొత్త రేటు ప్రకారం, ఈ టికెట్ ధర రూ.1400 అవుతుంది. అంటే, అభిమానులు రూ.120 ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా, రూ.500 టికెట్‌పై, ఇప్పుడు రూ.640కి బదులుగా రూ.700 చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు, రూ.2000



టికెట్‌పై అభిమానులు రూ.2560కి బదులుగా రూ.2800 చెల్లించాల్సి ఉంటుంది. దీని ప్రభావం ఐపీఎల్ 2026 సమయంలో స్టేడియంలో కనిపిస్తుంది.ఐపీఎల్ టిక్కెట్ల ధర పెరిగితే, స్టేడియంలో అభిమానుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో, పెద్ద సంఖ్యలో అభిమానులు మ్యాచ్‌ను ఆస్వాదించడానికి స్టేడియానికి వెళతారు. కానీ, ఇప్పుడు వారి సంఖ్య తగ్గవచ్చు. ఇది ఐపీఎల్ ప్రజాదరణను ప్రభావితం చేయవచ్చు. మరోవైపు, గుర్తింపు పొందిన క్రీడా కార్యక్రమాలపై జీఎస్టీ విధించలేదు.గుర్తింపు పొందిన క్రీడా కార్యక్రమానికి టికెట్ ధర రూ. 500 అయితే, దానిపై జీఎస్టీ ఉండదు. అంతకంటే ఎక్కువ ధర ఉన్న టిక్కెట్లపై 18 శాతం జీఎస్టీ ఉంటుంది. దీంతో పాటు, బెట్టింగ్, జూదం, లాటరీ, గుర్రపు పందెం, ఆన్‌లైన్ మనీ గేమింగ్ వంటి కార్యకలాపాలపై 40 శాతం జీఎస్టీ



## రాజమౌళి సలహా పాటిస్తున్నా..

సినిమాల ఎంపిక విషయంలో అగ్ర దర్శకుడు రాజమౌళి ఇచ్చిన సలహా తన కెరీర్‌కు ఎంతగానో ఉపయోగపడిందని, ఇప్పుడు మరింత ధైర్యంతో కథల్ని ఎంచుకుంటున్నానని చెప్పింది కథానాయిక అలియాభట్. రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలో అలియాభట్ నటించిన విషయం తెలిసిందే. %ఈ సినిమా షూటింగ్ సందర్భంగా రాజమౌళి తనతో అన్న మాటలు మంత్రశక్తిలా పనిచేశాయని చెప్పింది అలియాభట్. ఆమె మాట్లాడుతూ 'తొలి నుంచి నాకు కథల ఎంపిక విషయంలో కాస్త కన్ఫ్యూజన్ ఉండేది. అనేకసార్లు ఒత్తిడికి లోనైన సందర్భాలున్నాయి. ఆ సమయంలో రాజమౌళి నాతో..'ఏ కథను ఎంచుకున్నా మీ పాత్రను బాగా ప్రేమించండి. అంకితభావంతో శ్రమించండి. అప్పుడు సినిమా ఫలితం ఎలా వున్నా మీ నటనను ప్రేక్షకులు మెచ్చుకుంటారు. ప్రేమతో చేసే పనికి మించిన గొప్ప సంతృప్తి ఈ ప్రపంచంలో మరొకటి లేదు' అని చెప్పారు.ాజమౌళిగారి సలహా పాటించిన దగ్గరి నుంచి నేను కథల్ని ఎంచుకునే పద్ధతి మారింది' అని చెప్పింది అలియాభట్. ప్రస్తుతం ఆమె వాసన్ బాలా దర్శకత్వంలో 'జిగ్రా' అనే చిత్రంలో నటిస్తున్నది.



## రజాకార్.. తెలంగాణ చరిత్రకు అద్దం పడుతుంది..

బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్‌దేశ్ పాండే ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'రజాకార్'. సమర్‌వీర్ క్రియేషన్స్ పతాకంపై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. నేడు పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ చిత్రం తెలంగాణ చరిత్రకు అద్దం పడుతుందని, చక్కటి సందేశం ఉందని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి అన్నారు. రజాకార్లపై నాటి వీరుల పోరాటాన్ని ఈ సినిమా ఆవిష్కరిస్తుందని దర్శకుడు యాటా సత్యనారాయణ పేర్కొన్నారు. గత చరిత్రను నేటి తరానికి తెలియజెప్పడానికి ఈ సినిమా తీశామని, మన పోరాటయోధుల గురించి రాబోవు తరాల వారు తెలుసుకునేలా ఈ సినిమా ఉంటుందని నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.



## తలైవాకు జీవితాంతం రుణపడి ఉంటా : రితికా

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌కు తాను జీవితాంతం రుణపడి ఉంటానని కోలీవుడ్ హీరోయిన్ 'గురు' సినిమా ఫేమ్ రితికా సింగ్ అన్నారు. సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వెట్టయాన్' . తెలుగులో వేటగాడు అని వస్తున్న ఈ సినిమాకు జై భీమ్ ఫేమ్ టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో రితికా సింగ్ కీ రోల్ ప్లే చేస్తుంది. ఈ సందర్భంగా రజనీకి రితికా ధన్యవాదాలు తెలిపింది. రజనీకి ఉన్న దయాగుణం, ప్రేమ సాటిలేనివని.. అంతటి గొప్ప వ్యక్తితో తాను కలిసి పనిచేయడం అనేది జీవితంలో మరచిపోలేని ఒక సంఘటన అని రితికా వెల్లడించింది. ఇక 75% షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభంకాగా.. ఈ షూటింగ్‌లో పాల్గోనడానికి రజినీకాంత్ కూడా చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, దుషారా విజయన్ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## సామాజిక సందేశంతో ది 100



ఆర్కే సాగర్ కథానాయకుడిగా రాఘవ్ ఓంకార్ దర్శకత్వంలో రూపొందిస్తున్న తాజా చిత్రం 'ది 100'. క్రియా ఫిల్మ్ కార్ప్, ధమ్మ ప్రొడక్షన్స్ పతాకాలపై రమేష్ కరుటూరి, వెంకీ పూశడపు, జే.తారక్‌రామ్ నిర్మిస్తున్నారు. గురువారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో హీరో ఆర్కేసాగర్‌ను ఐపీఎస్ అధికారి విక్రాంత్‌గా పరిచయం చేశారు. 'ఇది కేవలం నెంబర్ కాదు..ఒక ఆయుధం' అంటూ సినిమా టైటిల్ గురించి వీడియో క్లిప్‌లో చూపించారు. ఈ సినిమా కథాంశం చాలా బాగుందని, చక్కటి సందేశంతో ఆకట్టుకుంటుందని వెంకయ్య నాయుడు ప్రశంసించారు. ఓ సోషల్ ఇష్యూని కమర్షియల్ అంశాలు మేళవించి చూపించామని దర్శకుడు తెలిపారు. ఫ్యామిలీ ఆడియెన్స్‌ను మెప్పించే చిత్రమిదని హీరో ఆర్కే సాగర్ అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: శ్యామ్ కె నాయుడు, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: రాఘవ్ ఓంకార్ శశిధర్.



## గుడ్ బ్యాడ్ అగ్లీ

తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ నటిస్తున్న తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. తమిళ, తెలుగు భాషల్లో మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్నది. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మాతలు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. జూన్‌లో షూటింగ్‌ను ప్రారంభించి వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ మాట్లాడుతూ 'అజిత్ వంటి అగ్ర హీరోతో పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాం. ఆయన ఇమేజ్‌కు తగినట్లుగా దర్శకుడు అధిక్ రవిచంద్రన్ అద్భుతమైన కథను తయారు చేశాడు. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది' అన్నారు. వినూత్నమైన కథతో, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో ఈ సినిమా అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: అభినందన్ రామానుజం, రచన-దర్శకత్వం: అధిక్ రవిచంద్రన్.

## నేను పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న : రామ్ గోపాల్ వర్మ



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రానున్న ఎన్నికల్లో పిఠాపురం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతానికి ఎంపీగా పోటీ చేసే ఆలోచనలో లేనని , ఎమ్మెల్యేగానే పోటీ చేయాలని ఉందని స్పష్టం చేశారు. అయితే పవన్ కళ్యాణ్ ఇలా ప్రకటించాడో లేదో దీనికి సెటైరికల్‌గా ఆర్జీవీ తాజాగా ఒక పోస్ట్ పెట్టాడు. ఈ పోస్టులో తాను వచ్చే ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీచేయబోతున్నట్లు ప్రకటించాడు. సడన్‌గా తీసుకున్న నిర్ణయం.. నేను పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నాను అని చెప్పడానికి సంతోషిస్తున్నాను అంటూ ఆర్జీవీ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. దీంతో ఇది చూసిన నెటిజన్లు ఆర్జీవీ పవన్ పై సెటైరికల్ గా ఈ ట్వీట్ చేశారా..? లేక నిజంగానే పవన్ కు పోటీగా ఆర్జీవీ కూడా పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నారా.? అని కామెంట్లు పెడుతున్నారు. ఇక పవన్ కళ్యాణ్ విషయానికి వస్తే.. 2019 ఎన్నికల్లో గాజువాక, భీమావరం నుంచి పోటీ చేసిన పవన్ రెండు స్థానాల్లో ఓటమి పాలయ్యాడు.




## ఆసుపత్రిలో చేరిన అమితాబ్ బచ్చన్

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. 81 ఏండ్ల బిగ్ బి గుండెకు సంబంధించిన నొప్పితో బాధపడుతుండగా.. యాంజియోప్లాస్టీ సర్జరీ కోసం ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. ఇక ఈ విషయం తెలుసుకున్న బిగ్ బి అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

## హనుమాన్ ఓటీటీ ఆలస్యం కావాలని చేయట్లేదు : ప్రశాంత్ వర్మ

టాలీవుడ్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం హనుమాన్ . తేజ సజ్జా కథా నాయకుడిగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రం రూ.300 కోట్లకు పైగా వసూళ్ళను రాబట్టింది. అయితే థియేటర్‌లో విడుదలై రెండు నెలలకు పైగా అయిన ఇప్పటివరకు ఓటీటీలోకి రాలేదు. ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్ అయితే వచ్చింది కానీ అనుకోని కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తుంది. అయితే ఓటీటీ వాయిదా పడుతూ వస్తుండటంపై తాజాగా దర్శకుడు ప్రశాంత్ వర్మ ఎక్స్ వేదికగా స్పందించాడు. హనుమాన్ ఓటీటీ స్ట్రీమింగ్ ఆలస్యం కావడం అనేది ఉద్దేశపూర్వకంగా చేస్తున్నది కాదు. మేము రాత్రింబవళ్లు కష్టపడి మీకు బెస్ట్ అవుట్‌పుట్ అందించాలని చూస్తున్నాము. మా ఉద్దేశ్యం ఎల్లప్పుడూ మీకు ఉత్తమమైనది ఇవ్వాలని చూస్తాము కానీ మరేమీ లేదు. దయచేసి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. అలాగే మాకూ సపోర్ట్ చేయండి. ధన్యవాదాలు అంటూ ప్రశాంత్ వర్మ రాసుకోచ్చాడు.





## 'తంగలాన్' థియేటర్లలోకి వచ్చేది అప్పుడే : పా.రంజిత్

కోలీవుడ్ హీరో చియాన్ విక్రమ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తంగలాన్. ఈ సినిమాకు 'కబాలి', 'కాలా', 'సర్పట్ట పరంపర' చిత్రాల ఫేమ్ పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఇప్పటికే చిత్రం నుండి విడుదలైన ప్రచార చిత్రాలు, టీజర్ సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. అయితే ఈ సినిమాను మొదట జనవరి 26 విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. ఇక ఆ తర్వాత ఫిబ్రవరిలో విడుదల చేద్దామనుకున్నారు మేకర్స్. కానీ అప్పుడు కూడా ఈ సినిమాకు కలిసి రాలేదు. ఇక ఈ సినిమా ఎప్పుడు విడుదలవుతుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురుచుస్తుండగా మూవీ విడుదలపై సాలిడ్ అప్‌డేట్ ఇచ్చాడు దర్శకుడు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గోన్న దర్శకుడు పా. రంజిత్‌ను మీడియా 'తంగలాన్' విడుదల ఎప్పుడు అని అడుగగా.. రంజిత్ స్పందిస్తూ.. తంగలాన్ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల తేదీల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నాం. ఎన్నికలు పూర్తయిన తర్వాత సినిమా విడుదల చేస్తాం. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నా అని పా.రంజిత్ పేర్కొన్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేళ్ రాజా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొతు ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తుండగా.. 'సర్పట్ట పరంపర' ఫేమ్ పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీ రోల్స్ పోషిస్తున్నారు.

## జపాన్‌లో ఆర్‌ఆర్‌ఆర్ క్రేజ్..



టాలీవుడ్ దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన సూపర్ హిట్ చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్' . స్టార్ నటులు జూనియర్ ఎన్టీఆర్ , రామ్‌చరణ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మూవీ ఎన్నో రికార్డులను తిరగరాసింది. పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ప్రపంచ సినీరంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డును కూడా సొంతం చేసుకుంది. ఇక ఈ చిత్రం విడుదలై రెండేళ్లు కావొస్తున్నా క్రేజ్ మాత్రం తగ్గడం లేదు. అందుకు ఉదాహరణ లేటెస్ట్ జపాన్ షో బుకింగ్స్. 'ఆర్‌ఆర్‌ఆర్' రిలీజ్ సమయంలో చిత్ర బృందం జపాన్ వెళ్లి ప్రత్యేకంగా ప్రమోషన్స్ చేసిన విషయం తెలిసిందే. ఇక తారక్‌కు జపాన్‌లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. దీంతో అక్కడ ఈ చిత్రం రిలీజై ఏడాదిన్నరైనా ఇప్పటికీ థియేటర్స్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ నేపథ్యంలో మార్చి 18వ తేదీన ఓ షోకి రాజమౌళి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న జపాన్ అభిమానుల నుంచి ఊహించిన స్పందన వచ్చింది. మార్చి 18వ తేదీ షోకి బుధవారం రాత్రి టికెట్స్ ఓపెన్ చెయ్యగా.. ఒక్క నిమిషంలోపే టిక్కెట్స్ అన్నీ అమ్ముడుపోయాయి. ఈ విషయాన్ని 'ఆర్‌ఆర్‌ఆర్' టీమ్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది. "ఆర్‌ఆర్‌ఆర్' సినిమా జపాన్ థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఏడాదిన్నరగా సినిమా అక్కడ ఆడుతోంది. మార్చి 18వ తేదీన జరిగే షో టిక్కెట్స్ ఒక్క నిమిషంలోపే అమ్ముడుపోయాయి' అని పేర్కొంది. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంపై ప్రశంసలు కురిపిస్తున్నారు.